గోడమీద గడియారం

గోడమీద గడియారం ఎనిమిదిసార్లు కొట్టింది. సరిగ్గా అదేసమయానికి స్టేషన్లో రైలుకూత వినబడింది.

రమాకాంతం పేపర్లోంచి ముఖం తొలగించి భార్యతో

"మన గడియారం ఎనిమిది కొట్టింది - స్టేషన్లో రైలు కూత వేసింది. కరక్టయిన టైం అంటే అట్లా ఉండాలి. పధ్నాలుగు సంవత్సరాల్నుంచి చూస్తున్నాం. మన గడియారం ఎన్నడైనా నిముషం స్లో గానీ, నిముషం ఫాస్టు గానీ ఆడిందీ......మళ్లా ఊళ్ళో వందలకొద్దీ గడియారాలున్నాయి..."

లక్ష్మీకాంతమ్మ రోజూ వినే సోదేగదా అని వంటఇంట్లోకి వెళ్ళింది.

రమాకాంతం నిండైన సంతోషంతో గోడమీద గడియారంకేసి చూశాడు.

పైరివేటు పిల్లలు వరండాలో నిశ్శబ్దంగా పాఠాలు చదువుకొంటున్నారు. కొంతమంది లెక్కలు చేసుకుంటున్నారు. మరి కొంతమంది అతి మెల్లగా కబుర్లు చెప్పుకుంటున్నారు. పేపరు చదువుకోవడంఅయింది కనుక రమాకాంతం - వాళ్ళకి పెద్దగా చదువుకోమని ఆజ్ఞ ఇచ్చాడు వెంటనే వాళ్ళు 'ఇక్కడ ఒక స్కూలు ఉంది' అనే విషయాన్ని బయటవాళ్ళకు తెలియజేసేందుకు బిగ్గరగా చదవనారంభించారు.

ఏదో విషయం గుర్తుకు రాగా వెంటనే కుర్చీలోంచి లేచి, రమాకాంతం వంటగదిలోకి వెళ్లాడు.

"ఏమే! ఇవాళ మన ప్రబుద్ధుడు వస్తాడు కదూ! ఈ బండిలోనే రావాలి. పరీక్షలు ఎట్లా రాశాడో, ఏమిటో! ఉత్తరాల్లో మటుకు మహాజోరుగా రాసినట్టు రాస్తాడు"

"వాడికేం! బాగానే రాస్తాడు." అన్నది లక్ష్మీకాంతమ్మ కూరలో ఉప్పు వేస్తూ.

"అవును. గీత కలిసిరాక ఇన్నిసార్లు బోల్తా కొట్టాడు కాని..."

లక్ష్మీకాంతమ్మ ముఖం చిట్లించుకుంది.

"అది కూడా వాడి నేరమేనా ?"

"కాదు. వాడి చదువుకు వందలకి వందలు ధారపోసిన మన నేరం."

లక్ష్మీకాంతమ్మ మళ్ళీ ముఖం చిట్లించుకుంది.

ఇంతలో బయటినుంచి కేక. రమాకాంతం వరండాలోకి వెళ్ళాడు.

పురుషోత్తం మాట్లాడలేదు. ఆలోచనలో

"ఓ! మీరా! రండి నారాయణమూర్తిగారూ!" ఆహ్వానించాడు రమాకాంతం.

"ఆఁ! ఏంలేదు. మీవాడు ఎట్లా చదువుకున్నాడో చూసిపోదామని." బెంచీమీద కూర్చున్నాడు నారాయణమూర్తి.

"మీ వాడికేం చిచింద్రీ! ఏడో ఎక్కాం చెప్పమంటే - తొమ్మిదో ఎక్కం కూడా చెప్పెబుతాడు. వాడి బాబాయిలాగా మంచి తెలివితేటలుగలవాడవుతాడు." అన్నాడు రమాకాంతం.

నవ్వుకున్నాడు నారాయణమూర్తి.

కొంచంసేపు ఆ కబురూ, యీ కబురూ చెప్పుకున్నారు. నారాయణమూర్తి గోడమీద గడియారానికీ, తన చేతిగడియారానికీ టైం చూసుకున్నాడు. తన చేతిగడియారం పదినిముషాలు ఎక్కువ వుండటంతో—

"మీ గడియారపు టైం..."

"చాల కచ్చితం. మీరు సందేహించా

తాళ్ళూరి నాగేశ్వరరావు

ల్సిన పనిలేదు. ఈ గడియారం నా ఇంట్లోకి వచ్చి పధ్నాలుగు సంవత్సరాలైంది. అప్పట్నుంచీ ఇప్పటికి ఒక్క నిముషం ఎక్కువగానీ, తక్కువగానీ ఆడి ఎరుగదు."

"చాల విడ్డూరంగా ఉంది."

"వినేవాళ్లకు అట్లానే ఉంటుంది నిజం. కీ నా చేతిమీదుగా నిత్యమూ ఉదయం ఏడుగంటలకి ఇస్తాను. ఇంతవరకు రిపేరుకు రూపాయి ఖర్చు పెట్టలేదు. మరి ఆశ్చర్యంగానే ఉంటుంది, వినేవాళ్ళకు"

"ఎన్ని రూపాయలకు కొన్నారు?" అన్నాడు నారాయణమూర్తి కుతూహలంగా.

రమాకాంతం గర్వంగా ఒక్క చిరునవ్వు నవ్వి,

"నేను కొనలేదు. బందరులో ఉద్యోగం చేస్తూన్న రోజుల్లో నరసింహం అనే ఒక షావుకారు, తన కొడుకుని హైస్కూల్లో చేర్పించగా కొనిఇచ్చాడు. ఆ రోజుల్లో పెద్ద ఖరీదే!"

"కనుకనే ఇంత గట్టిగా పనిచేస్తూంది. ఇటువంటి గడియారాలు ఇప్పుడు రావటంలేదండీ. క్రితం సంవత్సరం ఒక గోషగడియారం తెచ్చాం. ప్రస్తుతం రిపేరులో ఉంది—"

"అంతే మరి—" నవ్వుకున్నాడు రమాకాంతం.

"వెళ్ళొస్తాను."

"మంచిది"

నారాయణమూర్తి వెళ్ళిపోయాడు. ఆయన గుమ్మందాటగానే, జట్కాబండి వొచ్చి ఆగింది. బండిలోంచి రమాకాంతం కొడుకు పురుషోత్తం, దిగాడు. బండివాడు సామాను తెచ్చి లోపలపెట్టాడు. పురుషోత్తం వాడికి డబ్బులిచ్చాడు. లక్ష్మీకాంతమ్మ కాళ్లకు నీళ్లు యిచ్చింది.

"పరీక్షలు ఎట్లా రాశావురా?" అన్నాడు రమాకాంతం.

"బాగానే రాశాను. గట్టిగా ప్యాసవుతాను."

"నెంబరెంత?"

"6474."

ఆరోజు రాత్రి భోజనాలు అయిం తరువాత రమాకాంతం కొడుకుతో ఒకవిషయం చర్చించదలచి, స్నేహితుని ఇంటికి వెళ్లే పురుషోత్తాన్ని వుండమన్నాడు. పురుషోత్తం బెంచీమీద కూర్చున్నాడు. తండ్రీ-కొడుకుల విషయాలు వినేందుకు లక్ష్మీకాంతమ్మ మంచంమీద కూర్చున్నది.

"ఈ సంవత్సరం నీకు పెళ్లిచేయాలని ఉన్నది" అన్నాడు రమాకాంతం.

పురుషోత్తం మాట్లాడలేదు.

"బాపట్లలో ఒక సంబంధం ఉంది. అన్నివిధాలా మంచి సంబంధం. కట్నం కానుకలూ మనం కోరినవన్నీ ఇస్తారు. పిల్ల ఫిఫ్త్‌ఫారం వరకూ చదువుకొన్నది. అందచందాలంటావా - వంక పెట్టాల్సిన పనిలేదు. ఏమంటావు?"

గర్భనిరోధిని:— యిది మీదట గర్భంరాకుండా అపుటకు రూ 10/-

సిద్ధమకరధ్వజం మాత్రలు: మంచి వీర్యవృద్ధి బలం కల్గించి, శీఘ్రస్ఖలనం ఆపుటకు రూ. 10/-

నపుంసక తైలం:— అంగ నరముల బలహీనత పోవుటకు రూ. 10/- పోష్టు ఖర్చులు 1-4-0 అగును. అడ్వాన్సు పంపేది.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్,
మలక్‌పేటబిల్డింగ్స్, హైదరాబాదు-(దక్షిణ)

★ గోడమీద గడియారం ★

పడ్డాడు. కాని లక్ష్మీకాంతమ్మ మూతి మూడు వంకర్లు తిప్పింది. ఈ సంబంధం ఆవిడకు ఏమాత్రం ఇష్టంలేదు. ఆవిడ బంధువుల్లో ఒక పిల్లఉంది. ఆ పిల్లనిచ్చి చేయాలని ఆవిడ పట్టుదల. కాని ఆ సంబంధం రమాకాంతానికి ఇష్టంలేదు. కొడుకు పెళ్ళివిషయంలో ఆ దంపతుల అభిప్రాయాలు పట్టుదలలు - వేర్వేరుగా ఉన్నాయని వేరే చెప్పనవసరంలేదు.

"అట్లా మొదలకండా పూరుకుంటే లాభంలేదు. ఇప్పటికే ఆలస్యమైంది."

అప్పుడే పెళ్లి పురుషోత్తానికి ఇష్టంలేదు. కాని ఆ విషయం తండ్రికి ఎలా చెప్పడం? కస్సుమని లేస్తాడేమో!

"నిన్ను అడగడ మేమిటి నేను. నీ క్షేమం కోరేవాణ్ని నేను, నాకు తెలియదూ! రేపు సాయంకాలం వెళ్ళి, ముహూర్తం నిర్ణయించమని చెప్పివస్తాను" అన్నాడు రమాకాంతం అధికారంతో.

పురుషోత్తం విసురుగా తల ఎత్తాడు ఏదో మాట్లాడాలని. కాని ఏం మాట్లాడలేకపోయాడు.

లక్ష్మీకాంతమ్మ ఉండబట్టలేక—

"అప్పుడే వాడికి పెళ్ళేమిటండీ. నిండా ఇరవై యేళ్ళు నిండలేదు ఇష్టం లేకనే, ఆ విషయం మీదగ్గర చెప్పలేక నచ్చుకొంటున్నాడు" అన్నది.

రమాకాంతం కోపంగా "నీకిష్టంలేదన రాదూ! పైగా వాడ్ని చెడగొడతావేం? మీ సుభద్రమ్మ కూతురుకంటె లక్షరెట్లు అందమైంది. మీ ఇష్టాయిష్టాలతో నాకు నిమిత్తం లేదు. రేపు వెళ్ళి అవునని చెప్పివస్తాను" అన్నాడు.

ఆమీదట లక్ష్మీకాంతమ్మ గానీ, పురుషోత్తం గానీ మాట్లాడలేదు. పురుషోత్తం స్నేహితుని ఇంటికెళ్ళాడు.

మరునాడు పదకొండున్నర గంటలకు భోంచేసి, మంచంమీద పడుకొంటూ - భార్యతో—

"నిద్రపోతున్నా గానీ; మధ్యాహ్నం రెండు గంటలకు లేపు. మూడు గంటల బండికి బాపట్ల వెళ్ళాలి. తప్పకుండా లేపు" అని నిద్రపోయాడు రమాకాంతం.

ఎట్లానైనా భర్త బాపట్ల వెళ్ళకుండా ఉండే ఉపాయం ఆలోచించాలని లక్ష్మీకాంతమ్మ వొకగంటసేపు ఆలోచించింది. ఆ సంబంధం చెడిపోతే, పెళ్ళి మరి కొన్నాళ్ళకు వాయిదా పడుతుంది. గడియారం ఒంటిగంటకు ఒకసారి పలికింది. గోడమీద గడియారం కేసి చూడడంతోటే లక్ష్మీకాంతమ్మకు ఒక ఆలోచన తట్టింది.

భర్తకు 3 15 ని. వచ్చే బండి అందకపోతే, ప్రయాణం ఆగిపోతుంది. భర్తకు బండి అందకుండా ఎట్లాచేయటం? గోడమీద గడియారపు టైం ఒక అరగంట వెనక్కు తిప్పితే సరి! గోడగడియారం మీద భర్తకు మంచి నమ్మకం - ఆలస్యంగా ఆడదని.

ఇంట్లో పురుషోత్తంకూడా లేడు. స్నేహితుని ఇంటికివెళ్లాడు, పేకాట ఆడుకొనేందుకు. అదే మంచి సమయమని లక్ష్మీకాంతమ్మ డ్రాయరు చప్పుడుకాకుండా ముందుకులాగి, దానిమీద ఎక్కి గోడ గడియారంలో టైం అరగంట వెనక్కు తిప్పింది.

రెండు గంటలు కాగానే లక్ష్మీకాంతమ్మ భర్తను లేపింది. రమాకాంతం లేచి ముఖం కడుక్కొని, కొత్తబట్టలు వేసుకొని, కాఫీ త్రాగేప్పటికి 2.45 ని. అయింది. 3-15 ని. రైలు. స్టేషను ఒక మైలుదూరం ఉంటుంది. ఎప్పుడు బయలుదేరినా రమాకాంతం రైలు వచ్చే వేళకి అరగంట ముందుగా బయలుదేరి వెళతాడు. ఆరోజుకూడా అరగంట ముందుగా బయలుదేరాడు.

ఊరుదాటి షావుకారుగారి అరటితోట దగ్గరకి వచ్చేటప్పటికి స్టేషన్లోకి బండి వచ్చింది ఇంకా నాలుగు ఫర్లాంగులదూరం ఉంది. ఎట్లా పరుగెత్తుతాడు? రమాకాంతానికి విపరీతమైన ఆశ్చర్యం వేసింది. బండి ఇంతముందుగా ఎట్లావొచ్చింది? టైం మార్చారా? లేక తన గోడగడియారం... ఛ. ఛా. ఎప్పటికీ 'స్లో' ఆడదు.

రోడ్డున పోతున్న ఒక పెద్దమనిషిని టైం అడిగాడు రమాకాంతం.

ఆయన చేతిగడియారం చూసి 3-20 అని చెప్పాడు.

రమాకాంతం తలక్రిందులైనాడు.

"మీ టైము కరక్టేనాండీ!" అన్నాడు ఆ పెద్దమనిషిని.

ఆయన రమాకాంతంకేసి వింతగా చూస్తూ తన దారిని తాను వెళ్ళాడు.

రమాకాంతానికి ఏమీ తోచలేదు. నిజంగా తన గడియారం 'స్లో' ఆడిందా? కాకపోతే ఈ విపరీతం ఏమిటి? ఇంటికి వస్తూ రమాకాంతం త్రోవలో ఇద్దర్ని ముగ్గుర్ని అడిగాడు 'టైమెంత?' అని. వాళ్ళుకూడా అయిదు నిముషాలు అటో ఇటో యించుమించుగా 3 20 చెప్పారు. ఆ టైమే కరెక్టని నమ్మటంకంటె మరోదారి కనిపించలేదు రమాకాంతానికి. గబగబా యింటికి వచ్చాడు.

రావటంతోటే గోడ గడియారం కేసి చూశాడు. 2-55 ని. అయింది. పొర్ర)

ప్రమాద రక్షణకు
ప్రశస్తమైనది
భీమా

ఎప్పుడే ప్రమాదం వచ్చేదీ, ఏ క్షణం ఎలా ఉండేదీ తెలియని ఈదినాల్లో

అగ్ని * మోటారుకార్ * కార్మిక నష్టపరిహారం
నౌక * ఫయిడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు

—మాతో సంప్రదించండి:—

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్
జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,

"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు"
ఎస్ప్లనేడ్ - మద్రాసు.

Telephone : 4241. Telegrams : "UNIGEN"

బ్రాంచీలు:
బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు - విజయవాడ -
ఢిల్లీ - పాట్నా - లక్నో - బెంగుళూరు - కోయంబత్తూరు.

ఆ ఆఫీసులో ఒక ఉద్యోగానికి దరఖాస్తు పెట్టుకొన్న ఒక అభ్యర్థి అధికారిముందు నిలబడ్డాడు.

"నీ వయస్సు ఎంత?" అధికారి గర్జించాడు.

"నలభై"

"క్రితంసారి నువ్వు పని చేసినచోట ఎన్నేళ్ళ అనుభవం వుంది నీకు?"

"ఏభై"

"ఆ! ఏభైయా? నాతో వేళాకోళం ఆడదలచుకొన్నావా? నీ వయస్సు నలభై అయితే ఏభై ఏళ్ళ అనుభవం ఎలా వుందంటావ్ నీకు?"

"దానికేముందండీ! ఓవర్ టైమ్ వర్కు చేశాను."

ముండింది. ఏం తోచలేదు. నిజంగా తన గడియారం 'స్లో' ఆడుతోంది.

"గడియారాన్ని ఎవరేనా కదిలించారా?" అన్నాడు గట్టిగా. లక్ష్మీకాంతమ్మ లేదని చెప్పింది.

"మరి 'స్లో' ఎందుకు ఆడుతూంది?"

"ఎవరన్నారు?" ఏమీ తెలీనట్టు అంటూన్నది లక్ష్మీకాంతమ్మ.

"ఎవరనేదేమిటి, నీ మొహం. అరగంట 'స్లో' ఆడుతూంది. నాకు రైలు అందలేదు. ఎన్నడూ 'స్లో' ఆడనిది, ఇవాళ ఎందుకాడిందీ! మన వెధవాయి ఏమన్నా కదిలించాడా?"

"లేదండి! ప్రొద్దున మీరు ఏడుగంటలకు 'కీ' ఇవ్వటమే!"

"ఒకవేళ 'కీ' ఇచ్చేటప్పుడు పెద్దముల్లు వెనక్కు తిరిగిందేమో!"

"చోద్యంగా ఉంది. ఎక్కడేనా 'కీ' ఇస్తూంటే ముల్లు వెనక్కు ఎట్లా తిరుగుతుందండీ?...ఏమో! ఒకవేళ తిరిగిందేమో!"

"ప్రయాణం ఆగిపోయింది. వెధవది అదిలోనే...రాత్రి బండికి వెళదామంటే బాగుండదు. ఇప్పటికే ఆలస్యం అయింది. రేపు తెల్లవారుఝామున బండికి వెళతాను" చాటుగా నవ్వుకుంది లక్ష్మీకాంతమ్మ.

ప్రక్క ఇంట్లో వారి టైం చూసి గోడ గడియారానికి సరైన టైం పెట్టాడు రమాకాంతం.

ఆ రాత్రి అందరూ గాఢనిద్రలో ఉండగా పన్నెండుగంటల సమయంలో లేచి, లక్ష్మీకాంతమ్మ - మళ్ళీ గోడగడియారంలో టైం అరగంట వెనక్కు తిప్పింది. ఎవ్వరికీ తెలీకుండా చప్పుడు కాకుండా పడుకుంది.

అలవాటు చొప్పున గోడమీదనున్న గడియారం అయిదు సార్లు కొట్టగానే లేచాడు రమాకాంతం. పావుగంటలో కాలకృత్యాలు ముగించుకొని, కొత్తబట్టలు ధరించి - స్టేషనుకు వెళ్లేందుకు గుమ్మం దాటగానే స్టేషన్లో రైలు కూత వేసింది. రమాకాంతం నిలువునా నీరైపోయాడు. ఇంట్లోకొచ్చి గోడగడియారం కేసి చూశాడు. 5-20 అయింది. 5-45 కు బండి. అప్పుడే ఎట్లా పోయింది? మళ్ళీ గడియారం 'స్లో' ఆడుతూందా?

లక్ష్మీకాంతమ్మ బద్ధకంగా లేస్తూ - "ఇంకా స్టేషనుకు వెళ్ళలేదుటండీ" అన్నది.

"నా ముఖం అప్పుడే బండిపోయింది."

"ఎట్లాపోయింది. ఎంతైందీ టైం?"

"మళ్లీ 'స్లో' ఆడుతూన్నది"

"చెడిపోయిందేమో!"

"ఎటా చెడిపోతుంది? ఎవ్వరో కదిలించి ఉండాలె"

"దాని జోలి ఎవరికి పట్టిందండీ!"

"మరి ఎట్లా చెడిపోతుంది?"

"కాలం కలిసిరాకపోతే అదే చెడిపోతుంది. మనకు చెప్పి చెడిపోతుందా?"

తెల్లవారగానే ప్రక్కఇంటి గడియారం టైముతో పోలిస్తే అరగంట 'స్లో' కనపడింది. రమాకాంతం చాల బాధపడ్డాడు. కొంతసేపు పురుషోత్తాన్ని కేకలు వేశాడు, వాడేమన్నా కదిలించాడేమోనని.

భోజనం చేసింతరువాత, ఒక అరగంట ముందుగా స్టేషనుకు వెళ్ళి - పన్నెండు గంటల బండిలో రమాకాంతం బాపట్ల వెళ్లాడు.

* * *

బాపట్లలో స్నేహితుడు వెంకట నరసయ్యతో కలిసి పెళ్లికూతురు తరుఫు వాళ్లింటికి వెళ్ళాడు రమాకాంతం.

వెంకటనరసయ్య అన్నాడు పెళ్ళికుమార్తె తండ్రితో.

"మీ అమ్మాయిని..."

"సంబంధం నిర్ణయించటం అయిపోయిందండీ మా బంధువుల్లోనే ఒక పిల్లవాడికివ్వదలచాం. ప్రొద్దునే వాళ్ళవాళ్లు వచ్చి ఖాయంచేసుకొని వెళ్ళారు. మీరు చాల ఆలస్యం చేశారు. నిన్న వొచ్చినా బాగుండేది. మీరుచేసిన ఆలస్యాన్నిబట్టి - మీకు అక్కర్లేదేమో అని, ప్రొద్దునే మాట ఇచ్చాను" అన్నాడు పెళ్ళికూతురు తండ్రి.

రమాకాంతం హృదయం జివ్వుమన్నది.

ఆ ఇంట్లోంచి బయటకొచ్చి స్టేషను చేరుకున్నాడు.

వెంకటనరసయ్య - "ఇక నేను వెళ్ళివస్తా" అని వెళ్ళిపోయాడు.

రమాకాంతం కోపంతో జ్వలించి పోతున్నాడు. అయనకోపమంతా తన గోడ మీద గడియారంమీదే! దానివల్లే తన కొడుక్కు సంబంధం చెడిపోయింది. నిన్న - ఇవాళ ప్రొద్దున అరగంట 'స్లో' గా ఆడక పోతే - తను బాపట్ల వెళ్ళిఉండేవాడు! కొడుక్కి సంబంధం నిశ్చయంఅయిపోయేదే!

రైల్లోకూడా గడియారాన్ని గురించే ఆలోచన రమాకాంతానికి.

ఇంటికొచ్చాడు. ఆ రాత్రి తలుపు తట్టగానే లక్ష్మీకాంతమ్మ వీధి తలుపు తీసింది. గబగబా ఇంట్లోకి వచ్చాడు.

గోడమీదినున్న గడియారం పదిసార్లు కొట్టింది. లక్ష్మీకాంతమ్మ చెంబులో నీళ్లు తెచ్చేందుకు పెరట్లోకి వెళ్ళింది. పురుషోత్తం నిద్రపోతున్నాడు.

రమాకాంతం గోడమీద గడియారాన్ని క్రిందకు లాగి నేలకేసి విసిరికొట్టాడు. అసలే ఆయనకు కోపంఎక్కువ. ఆ కోపంలో వొళ్లు తెలీదు. ఏంచేస్తాడో కూడా తెలీదు. ఆ చప్పుడుకు పురుషోత్తం ఉలిక్కిపడి లేచాడు. లక్ష్మీకాంతమ్మ బిందెలోనుంచే చెంబును అట్లాగే వొదిలి పరుగెత్తుకుంటూ వొచ్చింది.

"ఏమిటండీ - ఈఅఘాయిత్యం?"అన్నది లక్ష్మీకాంతమ్మ.

"ఈ తప్పుడు గడియారం మనింట్లో అక్కర్లేదు" అన్నాడు రమాకాంతం కసిగా.

"తప్పది కాదండీ!"

"ముమ్మాటికీ తప్పదే. నువ్వు నాకు చెప్పక్కర్లేదు"

లక్ష్మీకాంతమ్మ నోరు నొక్కుకుంది. తన అవివేకంవల్లనే బంగారంలాంటి గోడ గడియారం నాశనం అయిందని బాధపడింది.

మరునాడు తెల్లవారుఝామున అలవాటు చొప్పున రమాకాంతం అయిదుగంటలకు లేవలేదు. కారణం—గోడమీద గడియారం అయిదుసార్లు పలక్కపోవటమే!

★